

అవార్డులు అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా, ఇనాక్, మురళీమోహన్

ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడు

చిక్కడపల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానందుడు ఆదర్శప్రాయుడని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. వేదహిత ఫౌండేషన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయగానసభలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కవి సమ్మేళనం, స్ఫూర్తి అవార్డులు ప్రదానం చేశారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ మాజీ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్, నిర్వాహకులు మురళీమోహన్‌రాజు, రామచంద్రరావు, రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్

చిక్కడపల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్ ఆధ్వర్యంలో శుక్రవారం టీఆర్‌టీ క్వార్టర్స్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఓబీసీమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. డీఎస్ రెడ్డి, వీఎస్డీ రాజు, సత్తిరెడ్డి, లక్ష్మి, సురేందర్, శ్రీనివాస్‌రావు, రవియాదవ్, సత్యం, రఘుయాదవ్, శివకుమార్, అభి, మనీష్, కాలనీవాసులు ప్రకాష్ చారి, కృష్ణ, కుల్‌దీప్ పాల్గొన్నారు.

- గాంధీనగర్ డివిజన్ వాల్మీకినగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో టీపీసీసీ మహిళా విభాగం కార్యదర్శి పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.
- **బర్కత్‌పుర:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు కె.గీతామూర్తి అన్నారు. అంబర్‌పేట పరిధిలో న్యూఇడెన్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతి ఇచ్చారు.
- నారాయణ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులు ముగ్గులు వేసి పతంగులు ఎగురవేశారు.

చెట్ల కొమ్మలు తొలగింపు



సీతఃకాలనీ టెన్నిస్ కోర్టు గ్రౌండ్ సమీపంలో తొలగిస్తున్న చెట్ల కొమ్మలు

నల్లకుంట, జనవరి12 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీలలో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతుడడంతో సమస్యలు ఏర్పడుతుండడంతో శుక్రవారం చెట్ల కొమ్మలు అధికారులు తొలగించారు. ఈ పనులను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి పరిశీలించారు. శుక్రవారం డివిజన్‌లోని సీతఃకాలనీ టెన్నిస్ కోర్టు గ్రౌండ్ సమీపంలో చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగులుతున్నాయని స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు చెట్ల కొమ్మలను తొలగించారు.

సంక్రాంతి పురస్కారాలు ప్రదానం



పురస్కారాలు బహూకరిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఫాస్, ఇట్క్లా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులకు సంక్రాంతి పురస్కారాలు ప్రదానం చేశారు. నిర్వాహకులు డా.కె.ధర్మారావు పర్యవేక్షణలో సుప్రసిద్ధ సినీరచయిత, దర్శకుడు డా.వడ్డేపల్లి కృష్ణకు ఫాస్ సంక్రాంతి సినీ పురస్కారం అందజేశారు. రైల్వే కార్మికనేత యుగంధర్ పట్నాయక్‌కు ఇట్క్లా సంక్రాంతి సేవా అవార్డును అందించారు. అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాల పూర్వ కో-ఆర్డినేటర్ ఎంఎస్ ప్రసాద్, రిటైర్డ్ లెఫ్టినెంట్‌కల్నర్ డా.భాస్కర్‌రెడ్డి టీవీనటుడు రాజు, ఫిజియోథెరపిస్ట్ విజయకుమార్ అవార్డు గ్రహీతలను అభినందించారు. ఐఓసీఎల్ మాజీ జీఎం సూరపనేని ప్రసాద్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గుండు జగదీశ్‌బాబు తదితరులు

గంగపుత్ర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి గంగపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు గుండు జగదీశ్‌బాబు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా సంఘం సలహాదారులు బండారు సంపత్‌కుమార్, కొండ్రా నరసింహ, ముదారి వినోద్, నరాల వెంకటేశ్, పారిపల్లి యాదగిరి, రాజ్‌కుమార్, శంకర్,రాజు, సుజాత, ధనలక్ష్మి, సుమలత, భారతి పాల్గొన్నారు.


రైల్వే ప్రయాణికురాలి లాప్‌ట్యాప్ చోరీ

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రయాణికురాలి ఖరీదైన లాప్‌ట్యాప్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు నివాసి గుణశేఖర్ కుమార్తె భువనేశ్వరి(25) చిత్తూరు వెళ్లడానికి గురువారం రాత్రి కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కిన తర్వాత లాప్‌ట్యాప్ ఉన్న బ్యాగు కనిపించలేదు. శుక్రవారం భువనేశ్వరి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

నిషేధిత మాంజా విక్రయిస్తున్న యువకుడిపై కేసు

బర్కత్‌పుర, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నిషేధిత చైనా మాంజాను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న యువకుడిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. కాచిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చప్పల్‌బజార్ నివాసి రాజేష్‌జైన్ కుమారుడు జతిన్‌జైన్(21) నిషేధిత చైనా మాంజాను గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. సమాచారం మేరకు పోలీసులు జతిన్‌జైన్ ఇంటిపై దాడి చేసి చైనా మాంజాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.


● శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్‌ను ఆవిష్కరణ



అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో ఈనెల 21న నగరంలో జరిగే శ్రీశ్రీకళావేదిక 127వ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్‌ను శుక్రవారం ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు.

\- నల్లకుంట, ఆంధ్రజ్యోతి

మూలగౌరి నోము సామగ్రి పంపిణీ



సంక్రాంతి పండగను పురస్కరించుకొని వాసవి స్వర్ణనిధి రాంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆసంస్థ సభ్యులకు ఉచితంగా మూలగౌరి నోము సామగ్రి, గిఫ్టులు పంపిణీ చేశారు. వీటిని ఆ సంస్థ ప్రతినిధులు వి ఆరుణకుమారి, అపర్ణ, మమత, స్వర్ణ రాణి దుర్గకి పంపిణీ చేశారు. సంస్థ చైర్మన్ చంద్రాప్రకాష్‌గుప్తా, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి మల్లికార్జున్, సుధాకర్‌గుప్తా పాల్గొన్నారు. - రాంనగర్



గోల్నాక డివిజన్ గంగానగర్ బ్రిడ్జి వద్ద వివేకానంద విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి తదితరులు



టీడీపీ నగర కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా. ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు యాదగిరిరావు తదితరులు



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, అధికార ప్రతినిధి ఎడెల్లి అజయ్‌కుమార్ తదితరులు

స్వామి వివేకానంద అందరికీ ఆదర్శం

(ముషీరాబాద్/ అంబర్‌పేట, జోన్‌బృందం)

స్వామి వివేకానంద అందరికీ ఆదర్శమని కేంద్ర విద్యుత్, నూతన పునరుత్పాదక ఇంధన శాఖమంత్రి ఆర్‌కే సింగ్ తెలిపారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని కవాడిగూడ డివిజన్ బీమా మైదాన్‌లో డివిజన్ బీజెవైఎం అధ్యక్షుడు సలంద్రి దిలీప్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద చిత్రపటానికి కేంద్రమంత్రి ఆర్‌కే సింగ్, కార్పొరేటర్ జి.రచనశ్రీ, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గసభ్యుడు పూస రాజు, రాష్ట్ర నాయులు జి.వెంకటేష్, పరిమళ్‌కుమార్, ముషీరాబాద్ కన్వీనర్ ఎం.రమేష్‌రాం, డివిజన్ అధ్యక్షుడు ఎంసీ మహేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు, అనిల్, చంద్రశేఖర్, నరసింహాచారి తదితరులు ఘనంగా నివాళులర్పించారు.




బీమామైదాన్ వాంబేకాలనీ వద్ద వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి ఆర్‌కే సింగ్, కార్పొరేటర్ జి.రచనశ్రీ తదితరులు



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కోర్టులో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



అంబర్‌పేటలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు



ట్యాంక్‌బండ్‌పై పులిగారి గోవర్ధన్‌రెడ్డి, దైవజ్ఞ శర్మ

వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న సత్యనారాయణమూర్తి, పార్థసారధి



ఫాతిమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత నల్లకుంటలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎం.మధుసూదన్‌యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, సంజయ్‌సింగ్, సుదర్శన్ తదితరులు



స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.నందకిషోర్‌యాదవ్ తదితరులు



గోల్నాక డివిజన్ గంగానగర్ బ్రిడ్జి వద్ద వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



బాగ్‌లింగంపల్లిలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు

'గుంటూరు కారం' వీక్షించిన మహేష్‌బాబు కుటుంబసభ్యులు, యూనిట్ సభ్యులు



చిక్కడపల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మహేష్‌బాబు హీరో, శ్రీలీల హీరోయిన్‌గా తెరకెక్కిన గుంటూరు కారం సినిమా శుక్రవారం విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో ఉదయం నుంచే అభిమానుల సందడి నెలకొంది. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సుదర్శన్ 35 ఎంఎంలో మహేష్‌బాబు కుటుంబసభ్యులతో కలిసి అభిమానుల మధ్య కూర్చుని సినిమా వీక్షించారు. హీరోను చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీ కోసం పోటీ పడ్డారు. మహేష్‌బాబు సతీమణి నమ్రతాశిరోద్కర్, కూతురు సితార, కుమారుడు గౌతమ్, సినీదర్శకుడు త్రివిక్రమ్, పైడిపల్లి వంశీ, శిరీష్‌రెడ్డి, నాగవంశీ తదితరులు వీక్షించారు.

చెడును వదిలి మంచిని గ్రహించాలి



యువజనోత్సవాలు ప్రారంభిస్తున్న స్వామి బోధమయానంద

కవాడిగూడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడే ఉత్తమకార్యాలు చేయాలని, వృద్ధాప్యంలో చేస్తామను కుంటే కుదరదని స్వామి వివేకానంద చెప్పారని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా రామకృష్ణ మఠం స్వామి వివేకానంద ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన యువజనోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విక్షచణ ద్వారా చెడును వదిలిపెట్టి మంచిని గ్రహించాలని స్వామి వివేకానంద సూచించారని తెలిపారు. అనంతరం ఇస్రో శాస్త్రవేత్త టీజీకే మూర్తి, విద్యావేత్త అనిల్ భరద్వాజ్ చంద్రయాన్-3 సవాళ్లు అనే అంశంపై ప్రసంగించారు. జై అనుసందాన్ అనేది ప్రభుత్వ విధానం అని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా పర్వత రోహకులు పూర్ణామలవాత్, వెన్నెల బానోతులకు వివేకానంద యంగ్ అచీవ్‌మెంట్ అవార్డులను బహుకరించారు. కార్యక్రమంలో భాగంగా థియేటర్ ఆర్ట్స్ స్పెషలిస్టు దీనబాందవ దర్శకత్వంలో స్వామి వివేకానంద జీవితంపై వీఐహెచ్‌ఈ విద్యార్థులు ప్రదర్శించిన నాటక ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ఐపీఎస్ అధికారి సౌమ్యమిశ్రా, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద విద్యార్థులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి



పోరుగర్జన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీఎస్ఎమ్మార్పీఎస్ నేతలు

రాంనగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని ఎమ్మార్పీఎస్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు బంగారు శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు కొల్లూరి వెంకటేష్ పోరుగర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గతంలో డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. డప్పు, చెప్పు వృత్తి కులాల వారికి నెలకు రూ.5 వేల పింఛన్లు అందించాలని, పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి.యాదగిరి, అండాలు, నందకిషోర్, రాహుల్, సురేష్, ఎల్లయ్య, మహేష్, సాయిలు, దయాకర్, ఎర్ర నగేష్, పాండు, గణేష్, బలరాం, బాబురావు, చంద్రశేఖర్, విశాల్, రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులకు గ్యారెంటీలు అందజేయాలి



కోదండరాంకు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నేతలు


రాంనగర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి ఆరు గ్యారెంటీలు వర్తించేలా ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కృషి చేయాలని ప్రొఫెసర్ కోదండరాంను ఉద్యమకారుల ప్రతినిధులు కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జేఏసీ నేతలు ఎం.నర్సయ్య ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సభ్యులు శుక్రవారం కోదండరాంను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ ఎం.నర్సయ్య, టి.రవీందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కోదండారం నాయకత్వంలో తాము ప్రతి ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ నాయకులు బొల్లం శ్రీనివాస్, వీరారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ముదిగొండ మురళి, పెంటారెడ్డి, జిల్లా నాగేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు

ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావు డిమాండ్

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి ఆర్టీసీలో సేవలు అందిస్తూ మరణించిన కార్మికుల కుటుంబాల పిల్లలకు కారుణ్య నియామకాల్లో కన్సాలిడేటెడ్ కాకుండా రెగ్యులర్ ప్రాతిపదికన నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ పాలక మండలి మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు కారుణ్యనియామకాల కింది సుమారు 1,500 వందలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు ఆయన వివరించారు. కానీ కేవలం కారుణ్యం కింద 813 కండక్టర్ పోస్టులను కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నియమించాలనడం సరికాదన్నారు. దశాబ్దాల కాలం నుంచి ఆర్టీసీలో కారుణ్య నియామకాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగులను నియమించినట్టు ఆయన తెలిపారు. క్లీనింగ్, స్వీపింగ్, వాషింగ్ తదితర అన్ని విభాగాల్లో ఔట్ సోర్సింగ్‌తో నింపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను శ్రమదోపిడీ కేంద్రాలుగా మార్చొద్దని, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని నాగేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం



రాంనగర్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కలకొట అరుణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, రాష్ట్ర నాయకులు పార్థసారధి, నైషధం సత్యనారాయణమూర్తి, ఎన్.రఘునాథ్‌లు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.

\- రాంనగర్, ఆంధ్రజ్యోతి

పేదల సంక్షేమం కోసమే పథకాలు

కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్‌కే.సింగ్

కవాడిగూడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు దేశంలోని ప్రతీ పేదవారి అభివృద్ధి కోసమేనని కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్‌కే.సింగ్ అన్నారు. శుక్రవారం కవాడిగూడ బీమా మైదాన్ వాంబే కాలనీలో వికసిత భారత్ సంకల్పయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన వల్లే దేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలదొక్కుకుందన్నారు. భారత్ అన్ని రంగాల్లో శక్తిమంతమైన దేశంగా మారిందన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారంతో కూడిన బ్రోచర్, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన సమాచార డిజిటల్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార శాఖ అధికారి బాలకృష్ణ, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ దేబాషిష్ మిత్ర, సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఏజీఎం హరిబాబు, కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం శ్రీ కృష్ణన్, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గసభ్యులు పూసరాజు, అనిల్ పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి ఆర్‌కే.సింగ్



సమావేశంలో ముఠా గోపాల్, అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

రూ.కోట్లతో ఇందిరాపార్కు అభివృద్ధి

కవాడిగూడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యానవన శాఖ అధికారులు, వాకర్స్ సమన్వయంతో పనిచేసి ఇందిరాపార్కు అభివృద్ధి కోసం పాటుపడాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఇటీవల ఇందిరాపార్కులో కొంత మంది వాకర్స్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్‌కు జరుగుతున్న గొడవ నేపథ్యంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ వాకర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ.సుధాకర్‌యాదవ్, సభ్యులు శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రభాకర్ యాదవ్, ఆర్.రాంచందర్, ఇందిరాపార్కు డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, సిబ్బందితో ఎమ్మెల్యే శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఇందిరాపార్కులో ఎన్నడూ లేని విధంగా కొంతమంది రాజకీయాలు చేస్తున్నారన్నారు. ముఠా గోపాల్ మాట్లాడుతూ.. కోట్ల రూపాయలు ఖర్చు చేసి పార్కు అభివృద్ధి చేసినట్టు ఆయన తెలిపారు. ముఠా జైసింహ, రాజేష్, మౌనిక, వాకర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.